సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

● ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్, జూలై 6 (ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ లెక్చరర్స్‌కాలనీకి చెందిన యశ్విన్(9) పుట్టుకతోనే సరైన ఎదుగుదల లేని సమస్యలతో బాధపడుతున్న తరుణంలో ఆచిన్నారి వైద్య ఖర్చుల నిమిత్తం అధిక మొత్తంలో ఖర్చు అవుతున్నాయి. వారి కుటుంబ ఆర్థిక స్థితిగతులు బాగ లేకపోవడంతో ఎమ్మెల్యే సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్‌కు సదరు కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన రూ. లక్ష10వేల చెక్కును ఎమ్మెల్యే ఆదివారం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎం సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.



ఓపెన్ జిమ్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ అరుణాసురేందర్‌యాదవ్

ఓపెన్ జిమ్ ప్రారంభం

మన్సూరాబాద్, జూలై 6(ఆంధ్రజ్యోతి): కాలనీవాసుల ఆరోగ్య పరిరక్షణకు ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్‌లను సద్వినియోగం చేసుకోవాలని నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణాసురేందర్‌యాదవ్ అన్నారు. నాగోల్ డివిజన్ సహ భావన టౌన్‌షిప్ డి బ్లాక్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను కార్పొరేటర్ ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దైనందిన జీవితంలో శారీరకంగా, మానసికంగా చురుగ్గా ఉండడానికి ప్రతి రోజు వ్యాయామం చేయాలన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ధర్మేందర్, ప్రవీణ్‌కుమార్, సునీత, వినోద్‌కుమార్, మమత, తుకారం పాల్గొన్నారు.



ఓపెన్ జిమ్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి

బీడీఎల్‌కాలనీ పార్కులో..

వనస్థలిపురం : ఆరోగ్య పరిరక్షణకు ప్రతిఒక్కరూ ఓపెన్ జిమ్‌లను సద్వినియోగం చేసుకోవాలని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. హయత్‌నగర్ డివిజన్ బీడీఎల్‌కాలనీ పార్కులో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను కార్పొరేటర్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీవాసులు నిత్యం తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వాకింగ్‌తో పాటు ఓపెన్ జిమ్‌లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మొహర్రం వేడుకలు



కవాడిపల్లిలో అలావ్ ఆడుతున్న గ్రామస్థులు

అబ్దుల్లాపూర్‌మెట్, జూలై 6(ఆంధ్రజ్యోతి): అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో మొహర్రం వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. 9రోజుల పాటు నిర్వహించిన మొహర్రం పండుగలో భాగంగా కుల, మతాలకు అతీతంగా భక్తులు ఊదు, బెల్లం, దట్టీలను సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. ఆదివారం పీర్లను నిమజ్జనం చేశారు.



విశ్వబ్రాహ్మణ చైతన్య యాత్రను ప్రారంభిస్తున్న నాయకులు రాజు, పుష్పగిరి

స్థానిక సంస్థల ఎన్నికల్లో విశ్వకర్మలకు 400 సీట్లు ఇవ్వాలి : పుష్పగిరి

మన్సూరాబాద్, జూలై 6(ఆంధ్రజ్యోతి): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విశ్వకర్మలకు అన్ని రాజకీయ పార్టీలు 400సీట్లు ఇవ్వాలని విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ చైర్మన్ విశ్వనాథుల పుష్పగిరి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఎల్బీనగర్ కూడలిలోని మహాత్మా జ్యోతిరావు పూలే, ప్రొఫెసర్ జయశంకర్, శ్రీకాంతాచారి విగ్రహాలకు పూలమాలలువేసి నివాళ్లు అర్పించారు. విశ్వకర్మల హక్కుల సాధనకై విశ్వనాథుల పుష్పగిరి చేపట్టనున్న పాదయాత్రను బీసీ నాయకులు పిడికిలి రాజు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వకర్మ కార్పొరేషన్‌కు నిధులు మంజూరు చేసి, బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. పుష్పగిరి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల చైతన్యం కోసం ఎల్బీనగర్ నుంచి కడప జిల్లాలోని మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం వరకు చేపడుతున్న 450 కిలోమీటర్ల పాదయాత్రలో అన్ని రాజకీయ పార్టీలు మద్దతుగా నిలబడాలని కోరారు. కార్యక్రమంలో బీఎన్‌రెడ్డినగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న, విశ్వబ్రాహ్మణ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కౌలే జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.



తొలిఏకాదశి సందర్భంగా అష్టలక్ష్మీ ఆలయంలో భూసమేత శ్రీమన్నారాయణస్వామివారలకు లక్ష తులసీ పూజ చేస్తున్న అర్చకులు



అష్టలక్ష్మీ ఆలయంలో తొలి ఏకాదశి సందర్భంగా స్వామివారిని దర్శనానికి బారులు తీరిన భక్తులు



భక్తులతో కిక్కిరిసిన ప్రసన్నాంజనేయస్వామి ఆలయం

వైభవంగా తొలి ఏకాదశి వేడుకలు

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

కొత్తపేట, జూలై 6(ఆంధ్రజ్యోతి): తొలి ఏకాదశి పర్వదిన వేళ ఆదివారం కొత్తపేట డివిజన్‌లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్నేహపురికాలనీలో పద్మావతీ గోదా సమేత వేంకటేశ్వరస్వామి వార్లకు ప్రత్యేక పూజలు, అర్చనలు చేయించారు. తెల్లవారు జాము నుంచే ఆలయంలో పద్మావతీ, గోదాదేవి అమ్మవార్లకు, వేంకటేశ్వరస్వామికి వేద మంత్రాలతో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్నేహపురి, పరిసర కాలనీల భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయ ప్రాంగణంలోని విజయవినాయక స్వామికి, ప్రసన్నాంజనేయస్వామి వారికి, అయ్యప్ప స్వామికి, కాశీ విశాలాక్షీ, అన్నపూర్ణాదేవి, విశ్వేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. మోహన్‌నగర్ ఎస్‌బీహెచ్ కాలనీలో గల పద్మావతీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో, సత్యానగర్‌లోని హరిహర క్షేత్రంలో, ఎస్‌ఆర్‌ఎల్ కాలనీ, నాగేశ్వర్‌నగర్ కాలనీల్లోని ఆలయాల్లో భక్తులు తొలి ఏకాదశి ప్రత్యేక పూజలు చేయించారు.



స్నేహపురి పద్మావతీ గోదా సమేత వేంకటేశ్వర ఆలయంలో స్వామి వార్లకు ప్రత్యేక అర్చనలో పాల్గొన్న భక్తులు

అష్టలక్ష్మీ ఆలయంలో..

ఎల్‌బీనగర్: తొలి ఏకాదశి సందర్భంగా వాసవీకాలనీలోని అష్టలక్ష్మీ ఆలయం భక్తులతో కిటకిటలాడింది. భూసమేత శ్రీమన్నారాయణస్వామి వారల దర్శనం కోసం తెల్లవారుజాము నుంచే భక్తులు బారులు తీరారు. ఉదయం మండప ప్రాంగణంలో స్వామి వారలకు లక్ష తులసీ పూజలు నిర్వహించారు.

శివార్లలో..

అబ్దుల్లాపూర్‌మెట్: తొలి ఏకాదశిను పురస్కరించుకుని అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలోని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచే భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

హయత్‌నగర్‌లో..

తొలి ఏకాదశి వేడుకలను ఇంజాపూర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయం, కోహెడలోని వేణుగోపాలస్వామి ఆలయం, రంగనాథస్వామి ఆలయం, హయత్‌నగరలోని అయ్యప్ప ఆలయం, ఆర్టీసీ కాలనీలోని సాయిబాబా ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి



జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మలక్‌పేట మాల సంఘం అధ్యక్షుడు బల్వంత్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాస్‌రావు, నర్సింహ, సుదర్శన్

చంపాపేట, జూలై 6(ఆంధ్రజ్యోతి): మాజీ ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పురస్కరించుకొని చంపాపేట చౌరస్తాలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ చంపాపేట డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్‌రెడ్డి, నాయకులు బైగళ్ల రాము, చేగోని మల్లేష్‌గౌడ్, సురేందర్ రెడ్డి, ప్రభాకర్, చందూయాదవ్, తిరుపత్‌రెడ్డి పాల్గొన్నారు.



సాహెబ్‌నగర్‌లోని జగ్జీవన్‌రామ్‌కు నివాళ్లు అర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ లక్ష్మీప్రసన్న



హస్తినాపురంలో జగ్జీవన్‌రామ్‌కు నివాళులు అర్పిస్తున్న ఎస్ఐ నాగరాజు, కాలనీ ప్రతినిధులు

సుభాష్‌చంద్రబోస్ కాలనీలో..

హస్తినాపురం డివిజన్‌లోని సుభాష్‌చంద్రబోస్‌కాలనీలో జగ్జీవన్‌రామ్ వర్ధంతిని కాలనీ ప్రతినిధి జయన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐ నాగరాజుతో పాటు పలువురు హాజరై జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

వనస్థలిపురం: జగ్జీవన్‌రామ్ వర్ధంతిని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని సాహెబ్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ విగ్రహానికి మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.

పెద్దచెరువు సుందరీకరణ పనులు వేగవంతం చేయాలి

● అధికారులకు ఎమ్మెల్యే సబితారెడ్డి సూచన



పెద్దచెరువు సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న సబితారెడ్డి

సరూర్‌నగర్, జూలై 6(ఆంధ్రజ్యోతి): మీర్‌పేట్‌లోని పెద్దచెరువు సుందరీకరణ పనులను మరింత వేగవంతం చేయాలని మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి అధికారులకు సూచించారు. కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకుంటూ పనులు కొనసాగించాలని, వీలైనంత తొందరగా సుందరీకరణ పనులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఎమ్మెల్యే సంబంధిత అధికారులు, పార్టీ నాయకులతో కలిసి పెద్దచెరువును ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న పలు పనులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చెరువును ఆహ్లాదభరితంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని, గతంలో తాను మంత్రిగా ఉన్నప్పుడు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌తో మాట్లాడి సుందరీకరణకు నిధులు మంజూరు చేయించానని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఈఈ వేణుగోపాల్, బీఆర్ఎస్ మీర్‌పేట్ శాఖ అధ్యక్షుడు అర్కల కామేశ్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేశ్‌గౌడ్, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ పంతంగి మాధవీవెంకటేశ్వరరావు, మాజీ కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ రాజక్, పార్టీ నాయకులు సిద్దాల బీరప్ప, మేకల రవీందర్‌రెడ్డి, రామిడి నర్సిరెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి

సీసీ రోడ్డు ప్రారంభం

మన్సూరాబాద్, జూలై 6(ఆంధ్రజ్యోతి): డివిజన్‌లో కొనేళ్లుగా నెలకొన్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం మన్సూరాబాద్ డివిజన్ వివేకానందనగర్ కాలనీలో రూ.47.50లక్షలతో నిర్మించిన నూతన సీసీ రోడ్డును కార్పొరేటర్ ప్రారంభించారు. కార్యక్రమంలో కాలనీవాసులు సత్యపాల్‌రెడ్డి, పుష్పలత, సైదిరెడ్డి, అశోక్, పవన్, సురేందర్‌రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

టీకాతో రేబీస్‌ను నివారించగలం

● జిల్లా పశువైద్య అధికారి మధుసూదన్



పెంపుడు కుక్కకు రేబీస్ వ్యాక్సిన్ వేస్తున్న జిల్లా పశువైద్యాధికారి మధుసూదన్

ఎల్‌బీనగర్, జూలై 6(ఆంధ్రజ్యోతి): ప్రముఖ శాస్త్రవేత్త లూయిస్ పాశ్చర్ మొదటిసారిగా రేబీస్ వ్యాక్సిన్‌ను విజయవంతంగా ఒక మనిషికి ఇచ్చిన సందర్భానికి గుర్తుగా జూలై 6ను ప్రపంచ వ్యాప్తంగా జూనోసిస్ డేగా జరుపుకుంటున్నారని రంగారెడ్డి జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ మధుసూదన్ అన్నారు. జూనోసిస్ డేను పురస్కరించుకుని సరూర్‌నగర్‌లోని పశువైద్య కేంద్రంలో పెంపుడు జంతువులకు రేబీస్ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనోసిస్ అంటే జంతువుల నుంచి మనుషులకు వ్యాపించే వ్యాధులని అన్నారు. వీటిలో రేబీస్ అత్యంత ప్రాణాంతకమైన వ్యాధిగా గుర్తించబడిందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా ప్రకారం ప్రతి సం వత్సరం ప్రపంచ వ్యాప్తంగా వేలాది మరణాలు రేబీస్ వల్లనే జరుగుతున్నాయన్నారు. ఇది పూర్తిగా నివారించగల వ్యాధి అయినప్పటికీ సమర్థవంతమైన టీకాల వినియోగం లేకపోవడం వల్ల సమస్యగా మారుతోందన్నారు. పశువైద్య సహాయ శస్త్రచికిత్సకులు డాక్టర్ ఎం.కిరణ్‌కుమార్, జీ హెచ్ఎంసీ ఎల్బీనగర్ జోన్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, మహేశ్వరం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ లలిత, తుక్కుగూడ పశువైద్య సహాయ శస్త్ర చికిత్సకులు డాక్టర్ గిరీష్ దేష్‌ముఖ్, జీహెచ్ఎంసీ వెటర్నరీ అసిస్టెంట్ డాక్టర్ యాదగిరి, పృథ్వీరాజ్, వెటర్నరీ ఆఫీసర్ రతన్, షఫీ, పద్మ, భీమ్ పాల్గొన్నారు.

సహాయ ఉపకరణాలకు ఆసక్తి చూపని దివ్యాంగులు

● ముగిసిన దరఖాస్తు గడువు
● హైదరాబాద్ జిల్లాకు కేటాయించినది 449
● వచ్చిన దరఖాస్తులు 273



మలక్‌పేటలోని రాష్ట్ర దివ్యాంగుల సంక్షేమశాఖ కార్యాలయం

ఓల్డ్‌మలక్‌పేట, జూలై 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఉచితంగా అందించే సహాయ ఉపకరణాల దరఖాస్తు గడువు ఈనెల 5వ తేదీతో ముగిసింది. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నా కొన్ని రకాల సహాయ ఉపకరణాలపై దివ్యాంగులు ఆసక్తి చూపలేదు. హైదరాబాద్ జి ల్లాకు 449 వివిధ రకాల ఉపకరణాలు కేటాయించగా కేవలం 273 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం 16రకాల ఉపకరణాలు ఉన్నాయి. వాటిలో కొన్నింటికి మాత్రమే దివ్యాంగుల నుంచి డిమాండ్ ఉంది. బ్యాటరీతో నడిచే మినీ ట్రేడింగ్ ఆటో వెహికిల్స్‌కు ఎక్కువ డిమాండ్ ఉంది. హైదరాబాద్ జిల్లాకు ఈ వాహనాలు కేవలం మూడు మాత్రమే కేటాయించగా.. 46 మంది దరఖాస్తు చేసుకున్నారు. రెటిరోఫిటెడ్ మోటర్ వెహికిల్స్ కోసం ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. 102 కేటాయించగా 122 దరఖాస్తులు వచ్చాయి. డిగ్రీ చదివే విద్యార్థులకు 32 ల్యాప్‌టాప్‌లు కేటాయించగా.. 11మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. ట్యాబ్‌లు 24 కేటాయించగా.. నాలుగు దరఖాస్తులు వచ్చాయి. టెక్నికల్ విద్యనభ్యసించే హయ్యర్ ఎడ్యుకేషన్ విద్యార్థులకు ఏఐ టెక్నాలజీ ల్యాప్‌టాప్‌లు 16 కేటాయించగా.. 13మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు.

ఆలయానికి వెండి శంఖుధార, చక్రధార విరాళం

చంపాపేట, జూలై 6(ఆంధ్రజ్యోతి): చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లోని హనుమాన్ ఆలయంలో నిత్య పూజలందుకుంటున్న ధ్యానాంజనేయస్వామికి భక్తుడు శ్రీనివాస్ వెండిధార, చక్రధారలను విరాళంగా ఆలయ చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణరెడ్డి చేతుల మీదుగా ఆలయ వేదపండితులు, అర్చకులకు ఆదివారం అందజేశారు. స్వామి వారికి ప్రతిరోజు నిర్వహించే సింధూర అభిషేకం కోసం వీటిని వినియోగించనున్నట్లు ఆలయ చైర్మన్ పేర్కొన్నారు. ధాత శ్రీనివాస్‌ను ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందించగా ఆలయ చైర్మన్ ఆయనను ఘనంగా సన్మానించి స్వామి వారి ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఎనుముల రవీందర్‌రెడ్డి, మాజీ ధర్మకర్తలు మధుసాగర్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

జాఫర్‌గూడ చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు

● అధికార పార్టీ అంటూ బుకాయింపు
● పట్టించుకోని రెవెన్యూ, ఇరిగేషన్‌శాఖ అధికారులు



అక్రమంగా మట్టి తవ్వుతున్న దృశ్యం

అబ్దుల్లాపూర్‌మెట్: మండలంలోని జాఫర్‌గూడ చెరువులో అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు యథేచ్ఛగా మట్టిని తవ్వుతున్నారు. చెరువులో అక్రమంగా మట్టిని ఎలా తవ్వుతారని ప్రశ్నించిన గ్రామస్థులను తాము అధికార పార్టీకి చెందిన వారమంటూ.. ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని పలువురు గ్రామస్థులు తెలిపారు. జాఫర్‌గూడచెరువులో ఆదివారం మధ్యా హ్నం నుంచి జేసీబీ(ఎక్సకవేటర్) ద్వారా ట్రాక్టర్లలో మట్టిని తరలిస్తున్నారు. ఇరిగేషన్, రెవె న్యూశాఖ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా గ్రామానికి చెందిన కొందరు కాంగ్రెస్‌కి చెందిన నాయకులు ఈ అక్రమ మట్టి తవ్వకాలను చేపట్టినట్లు గ్రామస్థులు తెలిపారు. చెరువులో అక్రమంగా తవ్విన మట్టిని వేల రూపాయలకు అమ్ముకుంటున్నట్లు స్థానికులు తెలిపారు. ఇంత జరుగుతున్నా ఆయా శాఖల అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదని స్థానికులు పేర్కొన్నారు. నియోజకవర్గస్థాయి ప్రజా ప్రతినిధి పేరు చెప్పుకుంటూ పలువురు ఈ అక్రమాలకు పాల్పడుతున్నారని తెలిపారు. మట్టి తవ్వకాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

ఘనంగా శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతి

మన్సూరాబాద్, జూలై 6(ఆంధ్రజ్యోతి): శ్యామాప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధనకు కృషి చేయాలని బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ బలిదాన్ జయంతి వేడుకలు ఆదివారం మన్సూరాబాద్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస్‌రెడ్డి శ్యామాప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు మునగాల హరీష్‌రెడ్డి, మల్లేష్‌గౌడ్, నాయకులు ఆదినారాయణరెడ్డి, రాజేంద్రప్రసాద్, నరేష్‌యాదవ్, కిరణ్‌కుమార్, పాతూరి శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చంపాపేట : బీజేపీ హస్తినాపురం డివిజన్ అధ్యక్షుడు ఎరుకల మల్లేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం హస్తినాపురం చౌరస్తాలో డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ మాజీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి హాజరై శ్యామాప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్ మాజీ అధ్యక్షుడు నరేష్‌యాదవ్, నాయకులు వెంకటేష్‌గౌడ్, రాజేంద్రప్రసాద్, మాధవరెడ్డి, అమర్‌నాథ్ రెడ్డి, అరుణ, శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బైరామల్‌గూడ చౌరస్తాలో..

బీజేపీ చంపాపేట డివిజన్ అధ్యక్షుడు పోరెడ్డి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బైరామల్‌గూడ చౌరస్తాలో శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముఖర్జీ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సద్ది సందీప్‌రెడ్డి, లింగాల దశరథ్‌గౌడ్, తిరుపతి, టింగ్లీకర్ రాజేష్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్, యోగిరాజ్, వేణుగోపాల్‌యాదవ్, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.



శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి

అల్మాస్‌గూడలో..

సరూర్‌నగర్: శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఆదివారం బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడలో బీజేపీ అధ్యక్షుడు వీరకర్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజ్‌భూపాల్‌గౌడ్, పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములుయాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు



హస్తినాపురం చౌరస్తాలో శ్యామాప్రసాద్ ముఖర్జీకి నివాళులు అర్పిస్తున్న సామ రంగారెడ్డి, ఎరుకల మల్లేష్‌గౌడ్

కొలన్ శంకర్‌రెడ్డి, తర్రె మల్లేశ్‌యాదవ్, దేవేందర్‌రెడ్డి, పిట్ట ఉపేందర్‌రెడ్డి, ఏనుగు ప్రభాకర్‌రెడ్డి, చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, మద్ది రాజశేఖర్‌రెడ్డి, దడిగ శంకర్, మాజీ కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, గౌర రమాదేవిశ్రీనివాస్, బంగారు అనితాప్రభాకర్ పాల్గొన్నారు.

కొత్తపేట : కొత్తపేటలో శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ పవన్‌కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పవన్‌కుమార్ స్థానిక నాయకులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో మంచి రాజేష్, ఎలిమినేటి జంగారెడ్డి, అశ్విన్‌సింగ్, ప్రదీప్‌కుమార్, జస్పాల్, శేఖర్ పాల్గొన్నారు.

సైదాబాద్ : శ్యామప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఆదివారం ఐఎస్‌సదన్ డివిజన్‌లో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయనకు చిత్రపటానికి కార్పొరేటర్ జంగం శ్వేతారెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు మధుకర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు. కుర్మగూడలో మాజీ కార్పొరేటర్ సహదేవ్‌యాదవ్, నియోజకవర్గ కన్వీనర్ వెంకట్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు యుగేంద్రనాథ్, మోహనకృష్ణ నివాళులర్పించారు.



నాగార్జునకాలనీలో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ శ్వేతారెడ్డి



శ్యామాప్రసాద్ ముఖర్జీకి నివాళులర్పిస్తున్న రాజ్‌భూపాల్‌గౌడ్, శ్రీరాములుయాదవ్ తదితరులు



ముఖర్జీకి నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్